నేటి దినపత్రిక
# సూర్య
## ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు
గురువారం । 7 । మార్చి । 2024 । పేజీలు : 8

### మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన సిపి




3 లో

# అయినవోలు మల్లన్న శివరాత్రి కళ్యాణ బ్రహ్మోత్సవములు



అయినవోలు మేజర్ న్యూస్ సూర్య మార్చ్ (6): హనుమకొండ జిల్లా అయినవోలు మండల కేంద్రంలోని కాకతీయ కాలంనాటి అయ్యన్నరాజు పరిపాలించిన కాలంలో కొలువుదీరిన శ్రీ మల్లికార్జున స్వామి ఆలయం భక్తులకు ఐలోని మల్లన్న భక్తులకు దర్శనమిస్తున్న మల్లికార్జున స్వామి ఆలయం నందు స్వస్తిశ్రీ శోభకృత్ నామ సం మాఘ బ్ఛ ఏకాదశి బుధవారము



ఆరవ తేదీ నుండి పాల్గుణ బ ద్వాదశి నుండి ఆదివారము వరకు పాంచాహ్నిక దీక్షతో త్రికుండాత్మకంగా శ్రీభ్రమ రాంబికా మల్లికార్జునస్వామి వారి కళ్యాణ బ్రహ్మోత్సవములు శైవాగమోక్తంగా అత్యంత వైభవంగా జరుగును. బుధవారము స్వస్తిశ్రీ శోభకృత్ నామ సంబ్ఛ మాఘ బ్ఛ ఏకాదశి రోజున ఉదయం 8 గంటలకు సూర్యప్రభ వాహన సేవ యాగశాల ప్రవేశము విఘ్నేశ్వరపూజ, పుణ్యాహవాచనము, ఋత్విక్కరణ, దీక్షాధారణ, అఖండదీపస్థాపన, అగ్నిమదన-అగ్నిప్రతిష్టపన ధ్వజారోహణ బలిహరణ. ఈ కార్యక్రమంలో దేవాలయ ఉప ప్రధాన అర్చకుడు పాతర్లపాటి రవీందర్, ముఖ్య అర్చకులు పాతర్లపాటి శ్రీనివాస్, వేదపండితులు గట్టు పురుషోత్తం శర్మ, విక్రాంత్ వినాయక్ జ్యోషీ, ప్రత్యేక వేదపండితులు శ్రీకాంత్ శర్మ, అర్చక సిబ్బంది పాల్గొన్నారని దేవాలయ కార్యనిర్వహణాధికారి అద్దంకి నాగేశ్వర్ రావు తెలిపారు.





### ఎల్ఆర్ఎస్‌కు వ్యతిరేకంగా
# బిఆర్ఎస్ ధర్నా

తొర్రూర్ మార్చ్ 6 మేజర్ న్యూస్ (సూర్య): తొర్రూర్ పట్టణంలో తెలంగాణ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఎల్.ఆర్.ఎస్ .ఫీజులు రాష్ట్ర ప్రజల మీద తీవ్రమైన ఆర్థిక బారం మోపేందుకు సిద్ధమైందని తొర్రూర్,లో చేపట్టిన ధర్నా మిగతా 2లో..

# ప్రతి గ్యారంటీ పథకాన్ని తప్పనిసరిగా అమలు చేస్తాం

రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి సీతక్క

లబ్ధిదారులకు జీరో బిల్లులు అందించిన సీతక్క



3 లో



2 లో

### తెగుళ్లతో ఎండిపోతున్న
# వరి పంటలు
### ఆందోళనలో రైతన్నలు

# ప్రమాద భరితంగా ప్రధాన రహదారి...!



## పగిలిన లోలెవెల్ పైపు ఇబ్బందులు పడుతున్న వాహనదారులు, ప్రయాణికులు

చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): మండలంలోని జల్లి గ్రామం నుండి లింగగిరి గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారి ప్రమాద భరితంగా మారింది. జల్లి తండా శివారులో మూలమలుపు వద్ద ప్రధాన రహదారి అడ్డంగా నీళ్ల వెళ్లడానికి వేసిన లోలెవెల్ పైపు పగిలిపోయి ప్రమాద భరితంగా తయారైంది. దీంతో వాహనదారులు, ప్రయాణికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

అంతేకాక రోడ్డు మొత్తం గుంతల మయంగా మారి నరకయాతన తలపిస్తుందని వాహనదారులు, ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆర్ అండ్ బి అధికారులు వెంటనే స్పందించి పగిలిన లో లెవెల్ పైపును మార్చి నూతన లో లెవెల్ పైపును అమర్చి ఎలాంటి ప్రమాదాలు జరగకుండా చూడాలని వాహనదారులు, ప్రయాణికులు కోరుతున్నారు.

## ఎల్ఆర్ఎస్‌కు వ్యతిరేకంగా
# బిఆర్ఎస్ దర్నా

మొదటి పేజీ తరువాయి..

కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు విమర్శించారు. ఎల్.ఆర్.ఎస్ .దరఖాస్తులు ఉచితంగా ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. ఉచితంగా చేస్తామని కాంగ్రెస్ ఎన్నికల లో ప్రజలకు వాగ్దానం ఇచ్చిందని, ఇప్పుడు ఆ పార్టీ నేతలు మాట మార్చారని అన్నారు. గతంలో ఎల్ఆర్ఎస్ కోసం దరఖాస్తులు ఆహ్వానించి కేవలం వెయ్యి రూపాయలకే రిజిస్టర్ చేసాం .ఆరోజు మమ్మల్ని కోమటిరెడ్డి వెంకటరెడ్డి ,తప్పు పడుతూ కోర్టుకు వెళ్లారు .అప్పుడు డిప్యూటీ సీ.ఎం .బట్టి. విక్రమార్క చెప్పారని ఎవరు ఎల్.ఆర్.యస్. కట్టవద్దని బట్టి పిలుపునిచ్చారు. ఉచితంగా భూములను రెగ్యులర్ చేస్తామని ,ఉత్తంకుమార్ రెడ్డి చెప్పారని ,నో ఎల్.ఆర్.ఎస్. అని ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారని ,ఎర్రబెల్లి దయాకర్ గుర్తు చేశారు .టబి.ఆర్.ఎస్ పాలనలో ప్రతి విషయంపై కాంగ్రెస్ ఆరోపణలు చేసింది. అయితే తమ ప్రభుత్వం పథకాలను ప్రస్తుత సర్కార్ కొనసాగిస్తున్నది .ఎందుకు ఎల్.ఆర్.ఎస్ .పథకమే దీనికి ఉదాహరణ అని గుర్తు చేశారు పేదల నుండి సొమ్ము దోసుకుంటున్నారని ,సీతక్క ఆనాడు అన్నారని ఇప్పుడు ఎల్.ఆర్.ఎస్. ఫీజులు వసూళ్లపై బట్టి, ఉత్తం ,సీతక్క, ఏం సమాధానం చెప్తారని, డిమాండ్ చేశారు. మార్చి 31 వరకు ఎల్.ఆర్.ఎస్ . కట్టి తీరాలని ప్రజల మీద కత్తి, పెట్టారని, ఎల్.ఆర్.ఎస్. ప్రభుత్వ ఖజానా నింపడానికి అన్నట్లుగా ఉందని విమర్శించారు .ప్రభుత్వం వెంటనే స్పందించి ఎల్లారీస్ ను వెంటనే విరమించుకోవాలి కాంగ్రెస్ చెప్పినట్లు ,ఎల్.ఆర్.ఎస్. ఉచితంగా చేయాలనిడిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జడ్.పి. టిసి .మంగళపల్లి. శ్రీనివాస్, తొర్రూర్ మండల పార్టీ అధ్యక్షుడు పసుమర్తి. సీతారాములు మరియు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## తెగుళ్లతో ఎండిపోతున్న వరి పంటలు ఆందోళనలో రైతన్నలు

చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): తెగుళ్ళతో వరి పంటలు ఎండిపోతున్నాయి. దీంతో గ్రామాల్లోని రైతన్నలు ఆందోళన చెందుతున్నారు. చెన్నారావుపేట, అక్కల్ చెడ, పాత ముగ్ధుంపురం పురం, ఎల్లయ్య గూడెం, లింగగిరి, ఉప్పరపల్లి, తదితర గ్రామాలలో ఈ ఏడాది యాసంగిలో రైతులు వేల రూపాయల పెట్టుబడులు పెట్టి వరినాట్లు వేసుకున్నారు. వేసిన కొద్ది రోజులకే తెగుళ్ల సోకి వరి పంటలు ఎండిపోతుండడంతో రైతులు ఆందోళనకు గురవుతున్నారు. వ్యవసాయ అధికారులు ఎండిపోతున్న వరి పంటలను పరిశీలించి నివారణ చర్యల కోసం సూచనలు, సలహాలు ఇవ్వాలని రైతులు కోరుతున్నారు. దీనిపై మండల వ్యవసాయ అధికారి శశి కుమార్ ను వివరణ కోరగా భూమిలో ఉప్పుసాంద్రత పెరగడం మూలంగా వాతావరణం లో మార్పుల కారణంగా అధిక మోతాదులో ఎరువుల వాడకం వల్ల వరి పంటలు ఎండిపోతున్నాయని పరిశీలనలో తేలినట్లు తెలిపారు. నివారణ కోసం వరి పంటలకు నీటి తడులను పెట్టి వదిలేయాలని సూచించారు. వ్యవసాయ అధికారుల సూచనల మేరకు వరి పంటలకు మందులు పిచికారి చేయాలని ఆయన తెలిపారు.

## శివరాత్రి జాగరణ ఉత్సవ కరపత్ర ఆవిష్కరణ



ములుగు, సూర్య ప్రతినిధి మార్చ్ 6 (మేజర్ న్యూస్): మహా శివరాత్రి జాగరణ ఉత్సవాలను పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని శివాలయం నందు శివాలయం కమిటీ అధ్యక్షులు సిరికొండ బలరాం ఆధ్వర్యంలో కరపత్ర ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శివరాత్రి ఉత్సవాలను జాగరణను భక్తిశ్రద్ధలతో నిర్వహించుకునే విధంగా పలు కార్యక్రమాలు శివాలయం నందు నిర్వహిస్తున్నామని ఇందులో భాగంగా పాఠశాల విద్యార్థులచే నృత్యాలు పెండ్యాల జయశ్రీ శిష్య బృందం కూచిపూడి నృత్య ప్రదర్శన రామకృష్ణ భజన మండలి వారిచే భజన సముద్రాల విక్రమ్ హైదరాబాద్ బృందం చే మిమిక్రీ, ప్రదర్శనలు ఇంకా అనేక సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహి స్తున్నందున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలచే శివరాత్రి జాగరణ శివనామ స్మరణతో జరుపుకోవాలని అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు సిరికొండ బలరాం, శీలమంతుల రవీంద్రాచారి, గాదం కుమారస్వామి, సూర్యదేవర విశ్వనాథ్, నేరెళ్ల శంకర్, యాద సంపత్, నవీన్, ప్రవీణ్, బాబురావు, పురహితులు వెంకటేశ్వర శర్మ, రవి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మీల్స్ కాలనీ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన సిపి

హనుమకొండ సూర్య ప్రతినిధి, మార్చి 06 ,మేజర్ న్యూస్: వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా బుధవారం మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. బుధవారం సాయంత్రం పోలీస్ స్టేషన్ కు చేరుకున్న పోలీస్ కమిషనర్ ముందుగా పోలీస్ స్టేషన్ ఆవరణను పరిశీలించారు. అనంతరం పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న అధికారులు, సిబ్బంది వివరాలతో పాటు వారు నిర్వహిస్తున్న వివరాలను పోలీస్ కమిషనర్ అడిగి తెలుసుకోవడంతో పాటు, స్టేషన్ పరిధిలోని కేడీలు, డిసిలు, రౌడీ షీటర్ల కు సంబంధించిన వివరాలను తెలుసుకున్నారు.






ముఖ్యంగా పోలీస్ స్టేషన్ ప్రస్తుతం పెండింగ్ కేసులతో పాటు, నేరాలు, శాంతి భద్రత నియంత్రణ కోసం ముందుస్తుగా తీసుకుంటున్న చర్యలపై పోలీస్ కమిషనర్ సంబందిత స్టేషన్ సబ్ ఇన్స్ స్పెక్టర్ ను అడిగి తెలుసుకున్నారు. శాఖపరమైన సమస్యల గురించి సిబ్బందిని పోలీస్ బాస్ అడిగి తెలుసుకున్నారు. పోలీస్ కమిషనర్ వెంట ట్రైనీ ఐ. పి. ఎస్ శుభం నాగ్, వరంగల్ ఏసీపీ బోనాల కిషన్, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి గ్యారంటీ పథకాన్ని తప్పనిసరిగా అమలు చేస్తాం



### కోటగుళ్లలో పారిశుద్ధ్య పనులను పరిశీలించిన ఎంపీడీవో

గణపురం మార్చి 06 మేజర్ న్యూస్ సూర్య:ఈనెల 8 శుక్రవారం శివరాత్రి పర్వదినం సందర్భంగా కోటగుళ్లలో నిర్వహించనున్న శివ కళ్యాణ మహోత్సవం సందర్భంగా ఆలయ ప్రాంగణంలో చేపట్టిన పారిశుద్ధ్య పనులను ఎల్ భాస్కర్ పరిశీలించారు. ఉపాధి హామీ కూలీలతోపాటు గ్రామపంచాయతీ సిబ్బంది గత వారం రోజులుగా చేసిన పనులను ఈ సందర్భంగా పరిశీలించారు. ఆలయ ప్రాంగణంలో ఇలాంటి చెత్తాచెదారం లేకుండా చూడాలని సిబ్బందిని ఆదేశించారు. ఆయన వెంట గణపురం పంచాయతీ కార్యదర్శి విజేందర్ జూనియర్ అసిస్టెంట్ సుభాష్ లు ఉన్నారు

### రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి సీతక్క

### లబ్ధిదారులకు జీరో బిల్లులు అందించిన సీతక్క

ములుగు సూర్యప్రతినిధి మార్చి 6 (మేజర్ న్యూస్): రాష్ట్ర ప్రజలకు ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ప్రతి హామీ, అభయహస్తం గ్యారెంటీ పథకాలను తప్పనిసరిగా అమలు చేస్తామని, మరో రెండు గ్యారెంటీ పథకాల అమలును ప్రభుత్వం ప్రారంభించిందని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి సీతక్క అన్నారు. బుదవారం మంత్రి సీతక్క ములుగు జిల్లా కేంద్రంలోని సఫాయి కాలనీలో గృహ జ్యోతి కార్యక్రమం క్రింద జీరో బిల్లులు లబ్ధిదారులకు అందించడం జరిగింది. సఫాయినగర్ లో నివాసం ఉంటున్న జన్ను స్వరూప గృహ జ్యోతి సబ్సిడీ క్రింద కరెంట్ బిల్ ప్రభుత్వం చెల్లించి జీరో బిల్లులను వారికి అందించడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల మేరకు మరో రెండు గ్యారెంటీ పథకాల అమలుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని, 200 యూనిట్ల వరకు గృహ వినియోగానికి ఉచిత విద్యుత్తు, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ పథకాల అమలును ప్రారంభించామని అన్నారు. మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణం, రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని 5 లక్షల



నుంచి 10 లక్షలకు పెంచడం ద్వారా వేల మందికి లబ్ధి చేకూరిందని అన్నారు. గత ప్రభుత్వాలు అవలంబించిన ఆర్థిక విధానం వల్ల మన ఆర్థిక వ్యవస్థ బాగా దెబ్బతిందని, దానిని సరిచేస్తూ ఒక్కో పథకాన్ని అమలు చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారులు ఎస్ఈ మల్చూర్, డిఈ నాగేశ్వర రావు, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

### నూతన ఎంపీడీఓను మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు



ఖానాపూర్ మర్చి 06,సూర్య న్యూస్: నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఖానాపురం ఎంపీడీఓ ను బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎడ్ల జగన్ మోహన్ రెడ్డి మరియు ఖానాపురం కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు శాఖమూరి హరిబాబు ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛా అందజేసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో నీటి ఎద్దడిని ఎదుర్కోవడానికి ప్రత్యేక దృష్టి పెట్టాలని ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అర్హులకు అందేలా కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఖానాపురం కాంగ్రెస్ పార్టీ మైనారిటీ మండల అధ్యక్షులు ముస్తఫా,మండల యూత్ అధ్యక్షులు ఎలగందుల రాజు,మనబోతుల గడ్డ గ్రామ పార్టీ అధ్యక్షులు మిస్టర్ కామాలోద్దీన్, రాగంపేట కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు రమేష్, కావటి రమేష్, కాంగ్రెస్ మండల నాయకులు పెద్దమ్మ గడ్డ పల్నాటి శ్రీను,గుగులోతు కిషన్ నాయక్,తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన బి.ఆర్.ఎస్. చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు




తొర్రూర్ మార్చ్.6.మేజర్ న్యూస్. (సూర్య): తొర్రూర్ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో తొర్రూర్ మున్సిపాలిటీ ,చైర్మన్. మంగళపల్లి.. రామచంద్రయ్య,, వైస్ చైర్మన్ ,జినుగు. సురేందర్ రెడ్డి ,కౌన్సిలర్లు దొంగరి. రేవతి శంకర్ ,బిజ్జాల .మాధవి అనిల్, ఎమ్మెల్యే మామిడాల యశస్వి రెడ్డి ఇంచార్జ్ ఝాన్సీ

### కండువా కప్పిన,ఎమ్మెల్యే యశస్వి రెడ్డి ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి

రాజేందర్రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరినారు టిఆర్ఎస్ లీడర్లకు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఎమ్మెల్యే ఆహ్వానించినారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో చేరిన నాయకులు. ఎప్పటినుంచో కాంగ్రెస్ పార్టీలో పనిచేస్తున్న కార్యకర్తలు పాత కొత్త మధ్య తేడా లేకుండా, కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం నియోజకవర్గంలో పనులు చేయాలని కార్యకర్తలను కాపాడుకోవాలని పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరినారు నియోజకవర్గ అభివృద్ధి కోసం కానీ వ్యక్తిగత అవసరాల కోసం గానీ ఎవరు ఎప్పుడైనా క్యాంప్ ఆఫీస్ లో కలవవచ్చు అని ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్నారు.. ఝాన్సీ రాజేందర్ రెడ్డి గారు మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో పాలకుర్తి నియోజకవర్గం నుండి సుమారు 50 వేల మెజారిటీ ఇచ్చి కాంగ్రెస్ పార్టీని అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలని కోరినారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మండల పార్టీ అధ్యక్ష కార్యదర్శులు పట్టణ పార్టీ అధ్యక్ష కార్యదర్శులు. ముఖ్య నేతలు పాల్గొన్నారు.

# మహాశివరాత్రికి ముస్తాబవుతున్న శివరామ క్షేత్రం

### ధర్మారావుపేట గ్రామంలో

ఖానాపూర్ మర్చి 06, సూర్య న్యూస్:ఖానాపూర్ మండలంలోని ధర్మ రావుపేట గ్రామంలో ఈనెల 8వ తేదీ శుక్రవారం మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా ధర్మరావుపేట గ్రామంలోని శివరామ క్షేత్రం లోని శివాలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించుటకై ఏర్పాట్లు జరుగుతున్నట్లు ఆలయ అర్చకులు కృష్ణ చెదురువేది మరియు ఆలయ కమిటీ అధ్యక్షులు నడిపెల్లి రాజేశ్వరరావు తెలిపారు. ఇందులో భాగంగా 8వ తేదీ శుక్రవారం ఉదయం 5.01 గంటల నుంచి శివాలయంలో ప్రత్యేక రుద్రాభిషేకం మరియు భక్తుల గోత్రనామాలతో అర్చన కార్యక్రమాలు జరుగును, మధ్యాహ్నం ఒంటి గంట నుంచి మూడు గంటల వరకు మహారుద్ర హోమం జరుగును మరియు శివరాత్రి రాత్రి మొదటి గంట పూజా సాయంత్రం 6.25 నుండి 9.28 వరకు శివాలయంలో అభిషేకము మరియు శివపార్వతుల కళ్యాణం అంగరంగ వైభవంగా జరుగును.మరియు రాత్రి 9.28 నుండి 12.31 గంటల వరకు రెండవ గంట పూజ సమయంలో శివాలయంలో అభిషేకము మరియు భక్తా బృందం భజన కార్యక్రమం నిర్వహించబడును. మూడవ ఘడియ పూజ ముహూర్తం – మార్చి 9 ఉదయం 12.31 నుండి 3.34 వరకు



శివాలయంలో అభిషేకము అర్చన జరుగును. రాత్రి నాల్గవ గంట పూజకు అనుకూలమైన సమయం– మార్చి 9 ఉదయం 3.34 నుండి 6.37 వరకు ప్రత్యేక పూజ కార్యక్రమాలు శివాలయంలో అభిషేకాలు జరిపించి పూజలు ముగించబడును తొమ్మిదో తేదీ ఉదయం ఆరు గంటల 25 నిమిషాల నుంచి సాయంత్రం వరకు భక్తుల దర్శనార్థం శివాలయం తెరిచి ఉంచబడును కావున ఎంతో అంగరంగ వైభవంగా జరిగే పూజా కార్యక్రమాలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని జరిగే కార్యక్రమాలను వీక్షించి అందులో మీరు భాగస్వాములై ఆ శివపార్వతుల దివ్య ఆశీస్సులు మీరు మీ కుటుంబ సభ్యులు పొందాలని కోరుచున్నాము అని తెలిపారు.

## నూతన హోటల్‌ని ప్రారంభించిన హనుమంతు



నెల్లికుదురు మార్చి 6 మేజర్ న్యూస్(సూర్య) మండల వాసులం దరికీచాలా రుచికరమైనభోజనం అందించడానికివినూత్న రీతిలో హోటల్స్ సేవలు ఉంటాయనిఇస్లావత్ హనుమంతు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోఏర్పాటు చేసిన తిరుమల హోటల్ దంపతులు హరి బేబీదంపతులుతోవేద బ్రాహ్మణులు నరసింహ చారి ప్రత్యేక పూజలు జరిపి మదనతుర్తి ఎంపిటిసి కుమారుడు ఇస్లావత్ హనుమంతుచేతుల మీదుగాతిరుమల హోటల్ ని ప్రారంభించారు.అనంతరం వారు మాట్లాడుతూ మండలంలోని ప్రజలకు సరసమైన ధరలతో నాణ్యమైన భోజనం అందిఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలోనాయకులువెన్నం క్రాంతి రెడ్డి,గంగిడి ఎల్లారెడ్డి, గుగులోతు రాము నాయక్,ఆవుల వెంకన్న,బెల్లి నరసయ్య ,తదితరులు ఉన్నారు.

## వేసవికాలంలో మంచినీటి ఎద్దడి లేకుండా
## ఎమ్మెల్యే తగిన చర్యలు తీసుకోవాలి: ఎండి ఫరీద్



మహబూబాబాద్ టౌన్, మార్చి06, మేజర్ న్యూస్ (సూర్య): వేసవికాలం ప్రారంభమైన స్థితిలో మానుకోట పట్టణ ప్రజలకు నీటి ఎద్దడి సమస్య రాకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే మురళి నాయక్ ను 27వ వార్డు కౌన్సిలర్ (తాజా మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్) ఎండి ఫరీద్ కోరారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 9 సంవత్సరాల పాటు ఆనాటి మానుకోట ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ చొరవతో మహబూబాబాద్ పట్టణ ప్రజలకు మిషన్ భగీరథ ద్వారా పాలేరు రిజర్వాయర్ నుంచి మంచినీటిని అందించడం జరిగిందని అయితే ప్రస్తుతం పాలేరు నీళ్లు పట్టణానికి అందడం లేదని వారు పేర్కొన్నారు. దీనితో పట్టణ ప్రజలు ఈ వేసవి కాలంలో తీవ్రమైన నీటి సమస్యను ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడుతుందని కావున ఎమ్మెల్యే మురళి నాయక్ వెంటనే స్పందించి, మంత్రులతో ప్రభుత్వంతో మాట్లాడి పాలేరు నీటిని పట్టణానికి అందించి ప్రజలకు మంచినీటి సమస్య ఎదురు కాకుండా చూడాలని వారు కోరారు.

# ప్రజల సంక్షేమమే
# కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం..!



### కొత్త,పాత తేడాలు వద్దు..పార్టీ కోసం అందరూ సమిష్టిగా పని చేయాలి
### బిఆర్ఎస్‌కు ఎర్రబెల్లి అనుచరుల రాజీనామా
### కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్న తాజా మాజీ వార్డు సభ్యులు
### కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే యశస్విని, ఝాన్సీ రెడ్డి

పాలకుర్తి, మార్చి 06 (మేజర్ న్యూస్ సూర్య):ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయంగా పనిచేస్తుందని పాలకుర్తి శాసనసభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి అన్నారు.బుధవారం తొర్రూరు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పాలకుర్తి మేజర్ గ్రామపంచాయతీ కి చెందిన బిఆర్ఎస్ పార్టీ మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ముఖ్య అనుచరులు తాజా మాజీ వార్డు సభ్యులు మామిండ్ల లక్ష్మణ్, కమ్మగాని రమేష్ గౌడ్, పార్టీ మాజీ మండల ప్రధాన కార్యదర్శి సలేంద్ర శ్రీనివాస్ లు, రాయపర్తి మండలం పానిష్ తండా బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు భిక్షపతి ,మాజీ వార్డు సభ్యులు రవి, బగ్య, సీనియర్ నాయకులు బిచ్య, వేణు, రాంచంద్రు, మైబు, సురేందర్, వీరందరూ బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి స్థానిక ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ హనుమాండ్ల ఝాన్సిరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులై పార్టీలో చేరడం జరిగిందని ఆమె తెలిపారు. కొత్త పాత అని తేడా లేకుండా అందరిని కాపాడుకుంటామని హామీ ఇచ్చారు.రాబోయే ఎన్నికలో పార్టీకోసం బాగా కష్టపడాలని సూచించారు. మన ప్రభుత్వం లో అందరికి సంక్షేమ పథకాలు అందుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాయపర్తి మండల అధ్యక్షులు రవీందర్ రెడ్డి, పార్టీ ముఖ్యనాయకులు, పాలకుర్తి పట్టణ అధ్యక్షులు కమ్మగాని నాగయ్య, కార్యదర్శి పన్నీరు వెంకన్న, పెనుగొండ రమేష్, తదితరులు, పాల్గొన్నారు.

# ఎన్ని అవిశ్వాసాలు పెట్టిన నీతి నిజాయితీ ముందు పని చేయవు

### పిఎసిఎస్ చైర్మన్ లక్ష్మి చంద్రశేఖర్ రెడ్డి
### మూడవసారిపిఎసిఎస్ చైర్మన్ బాధ్యతలు స్వీకరించిన లక్ష్మీ చంద్రశేఖర్ రెడ్డి



నెల్లికుదురు మార్చి 6 మేజర్ న్యూస్(సూర్య): నిజాయితీగా పనిచేసే వారిపై ఎంతమంది ఎన్నిసార్లు అవిశ్వాసాలు పెట్టినఫలితంఉండదని పిఎసిఎస్ చైర్మన్ లక్ష్మి చంద్రశేఖర్ రెడ్డి అన్నారు.బుధవారం మండల కేంద్రంలోని వ్యవసాయ సహకార సంఘంకార్యాలయంలో లక్ష్మి చంద్రశేఖర్ రెడ్డిమూడోసారి చైర్మన్ బాధ్యతలుస్వీకరించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ గతంలో డైరెక్టర్ల చేత బలవంతంగాఅవిశ్వాసం పెట్టించారనినీతి నిజాయితీ ముందు ఎవరు ఎన్ని విధాలుగా ప్రయత్నించినఫలితం ఉండదని అన్నారు.పార్టీలకు అతీతంగా పనిచేస్తూ రైతులందరికీ అండగా నిలుస్తూ సేవలందిస్తున్నామని, మీము అందిస్తున్న సేవలు,మాపై వస్తున్న ప్రజాదరణ తట్టుకోలేక కొంత మంది అవిశ్వాసం పెట్టించారని అన్నారు.ఏదేమైనా రైతులకు మాపై ఉన్న నమ్మకం, మేము అందించిన సేవలలో నిజాయితీ వల్ల అవిశ్వాసం పనిచేయలేదని,అవిశ్వాసం పెట్టిన వారే ప్రత్యక్షంగా మాతో బలవంతంగా చేయించారని చెప్పడంతో మూడవసారి పిఎసిఎస్ చైర్మన్ గాబాధ్యతలు స్వీకరించడం జరిగిందనిఅన్నారు.బ్యాంకు అభివృద్ధి పనులలో భాగంగా ఎమ్ ఎస్ సి ప్రోగ్రాం కింద96 లక్షల గోదాం45 లక్షలకు అవుట్ లైట్ కట్టడం జరిగిందని అవి కూడా 10, 15 రోజులలో పూర్తవడం జరుగుతుందని,కాంపౌండ్ వాల్ మిగిలి ఉందని అన్నారు.ఎమ్మెస్సీ ప్రోగ్రాం కింద పాత గోడౌన్ కోసంఎస్టిమేట్ చేయడం జరుగుతుందని అన్నారు.మహబూబాబాద్ జిల్లాలోనిఏ బ్యాంకులో ఇవ్వనటువంటిలోన్లురైతులకుఇవ్వడంజరుగుతుందనిఅన్నారు.బ్యాంకుఅభివృద్ధిదిశగాఅన్యాయానికి దిగజారమని ఎద్దేవా చేశారు.అనంతరంచైర్మన్ కిబ్యాంకు సిబ్బందివివిధ రాజకీయ నాయకులుశాలువాతో సత్కరించిబారా సంచా పేల్చి సంబరాలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలోబి ఆర్ ఎస్ మండల అధ్యక్ష కార్యదర్శులు పరిపాటి వెంకటరెడ్డి,వెన్నాకుల శ్రీనివాస్, మాజీ రైతుబంధుమండల కోఆర్డినేటర్ కాసం వెంకటేశ్వర్ రెడ్డి,బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు గొట్టుముక్కల ఆదిరెడ్డి,నాయకులుబిక్కు నాయక్,పులి రామచంద్రు ,మంద అశోక్ ముదిరాజ్,ఆకుతోట సోమ నరసయ్య,డైరెక్టర్లు సలుగు శ్రీనివాస్,పోతుగంటి శ్రీనివాస్, మోహన్ నాయక్, మంగీలాల్ నాయక్ ,సీఈవోబంధారపు యాదగిరి గౌడ్, నాగరాజు, శ్రీనివాస్, నాగేష్ తదితరులు ఉన్నారు.

# పేదల పక్షాన బిఆర్ఎస్ పార్టీ పోరాడుతుంది



**పేదలపై 20 వేల కోట్ల భారం మోపెందుకే ఎల్ఆర్ఎస్ స్కీమ్**

**అబద్దాలకోరు కాంగ్రెస్... అడ్డగోలు హామీలు**

**నాడు ఫ్రీ అన్నారు.... నేడు ఫీజు కట్టాలంటున్నారు**

**మాజీ మంత్రి, ఎమ్మెల్సీ బస్వారాజ్ సారయ్య**

హనుమకొండ టౌన్ మర్చి 6, మేజర్ న్యూస్ : ఎన్నికల సమయంలో అడ్డగోలు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిన అనంతరం ఇచ్చిన హామీలను మరిచి ప్రజలపై భారం మోపాలని చూస్తున్నారని మాజీ మంత్రి, ఎమ్మెల్సీ బస్వారాజ్ సారయ్య అన్నారు. బుధవారం బిఆర్ఎస్ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు హనుమకొండ లోని ఏకశీల పార్క్ ముందు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ నిరసన కార్యక్రమంలో మాజీ ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్, సుందర్ రాజ్ యాదవ్, మర్రి యాదవ్ రెడ్డి లతో కలిసి బస్వారాజ్ సారయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా సారయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన 6 గ్యారంటీలు, 420 హామీలను నెరవేర్చే వరకు ప్రజల తరపున పోరాడుతామని అన్నారు. ఎన్నికల సమయంలో ఎల్ఆర్ఎస్ ఉచితంగా చేస్తామని చెప్పి ఇప్పుడు డబ్బులు అంటూ ప్రజలపై భారం అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మాజీ ప్రభుత్వ చీఫ్ విప్, బిఆర్ఎస్ పార్టీ హన్మకొండ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ అమలు కానీ అనేక హామీలను ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత హామీలను మరిచిపోయి ప్రజలపై భారం మోపుతున్నారని అన్నారు.

హనుమకొండ పార్టీ కార్యాలయం చట్టబద్ధతంగా నిర్మించామని దాని జోలికి వస్తే బాగుండదని హెచ్చరించారు. ఎల్ఆర్ఎస్ ను ఉచితంగా అందించాలని గురువారం బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కలెక్టర్లు, మున్సిపల్ కమిషనర్లకు వినతి పత్రాలు అందించనున్నట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, సీనియర్ నాయకులు, డివిజన్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.




## పోలీస్ స్టేషన్‌కు చేరుకున్న

# పదోతరగతి ప్రశ్నపత్రాలు

### ప్రత్యేక పెట్టెల్లో భద్రపరిచిన అధికారులు

చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): పదోతరగతి ప్రశ్నపత్రాలు చెన్నారావుపేట పోలీస్ స్టేషన్ కు బుధవారం చేరుకున్నాయి.ఈ ఏడాది పదో తరగతి విద్యార్థులకు మార్చిలో జరగనున్న ప్రశ్న పత్రాలు పోలీస్ స్టేషన్ కు చేరుకోవడంతో వాటిని అధికారుల సమక్షంలో ప్రత్యేక పెట్టలలో సీజ్ చేసి కస్టోడియన్ అధికారిణి పాపమ్మ, చంద్రమౌళి, వెంకట్రాం నరసయ్య, ప్రసన్న లక్ష్మి, రూట్ ఆఫీసర్ సారయ్యల ఆధ్వర్యంలో భద్రపరిచారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు పోలెపల్లి రవి, సీఆర్పీలు బాలు, స్వామి, అటెండర్ స్వర్ణలత, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థినులకు జ్యూట్ బ్యాగుల పంపిణీ



ఆత్మకూర్ మార్చి 06, (సూర్య న్యూస్):పాఠశాల విద్యార్థినులకు జ్యూట్ బ్యాగులు, న్యాప్కిన్స్ వివిధ రకాల వస్తువులు మగువా ఫ్రాక్చర్స్ తయారుదారులైన డాక్టర్ రజిని రుద్రమదేవి ఎన్జీవోలు పంపిణీ చేశారు. బుధవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమానికి ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. విద్యార్థినులకు అదనపు ఆర్థిక స్వావలంబన చేకూరడానికి, కుటీర పరిశ్రమల నిలబడడానికి ఒక ప్రోత్సాహకరమైనటువంటి మార్గాలు అవసరమని తెలియజేశారు. అనంతరం సూపర్వైజర్ పద్మావతి మాట్లాడుతూ అమ్మాయిల, మహిళల ఆరోగ్యానికి ఎంతో ఉపయోగమైనటువంటి న్యాప్కిన్స్ ,జ్యూట్ బ్యాగులు పేపర్ ప్లేట్స్ ,పేపర్ గ్లాసులు, ప్లాస్టిక్ కి బదులుగా వాడాలని సూచించారు. ,మహిళల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని మగువ ఇన్నోవేషన్ అండ్ మ్యానుఫ్యాక్చర్ పంపిణీ చేసినందుకు వారికి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు , పంచాయతీ కార్యదర్శి మేడ యాదగిరి, రాంబాబు ,విద్యార్థినిలు, తదితరులు పాల్గొన్నారు.

### జన శిక్షణ సంస్థాన్ వారి ఆధ్వర్యంలో

# మహిళా దినోత్సవ వేడుకలు



హనుమకొండ టౌన్, మార్చి 6, మేజర్ న్యూస్ : జన శిక్షణ సంస్థాన్ వరంగల్ వారి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను హన్మకొండలోని అంబేద్కర్ భవన్లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జన శిక్షణ సంస్థాన్ వరంగల్ డైరెక్టర్ ఖాజా మసూయోద్దీన్ అధ్యక్షత వహించగా చైర్మన్ ప్రకాష్ గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ జన శిక్షణ సంస్థాన్ ఆధ్వర్యంలో మహిళలకు పారిశ్రామిక రంగం, ఉత్పత్తి రంగంపై శిక్షణ ఇవ్వడంతో శిక్షణ పొందిన మహిళలు పారిశ్రామికంగా ప్రగతి సాధించారు దానితో కేంద్ర ప్రభుత్వం ఆ మహిళలను గుర్తించి ఘనంగా సన్మానించారని ఆనందం వ్యక్తం చేశారు. ప్రతి సంవత్సరం జన శిక్షణ సంస్థాన్ ఆధ్వర్యంలో పారిశ్రామికంగా, ఉత్పత్తి రంగాలలో రాణించిన మహిళలను గుర్తించి ఘనంగా సన్మానిస్తామని అదే ఆనవాయితీగా ఈ సంవత్సరం కూడా వ్యాపార రంగంలో ఎంతో మంది మహిళలకు ఆదర్శంగా నిలుస్తున్న ఫైనల్ గా గుర్తించి సన్మానిస్తున్నామని తెలిపారు. పరిశ్రమల శాఖ హనుమకొండ జనరల్ మేనేజర్ హరిప్రసాద్, పరిశ్రమల శాఖ వరంగల్ జనరల్ మేనేజర్ నరసింహమూర్తి లు మహిళలు పారిశ్రామికంగా అభివృద్ధి చెందేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో అనేక కార్యక్రమాలు నిర్వహిస్తు సబ్సిడీ రుణాలు సైతం అందిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వాల సహాయ సహకారాలను అందుకొని మహిళలు పారిశ్రామికంగా అభివృద్ధి చెందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జన శిక్షణ సంస్థ వైస్ చైర్మన్ డాక్టర్ పి. శ్రీనివాస్ రఘు, డైరెక్టర్లు రమాదేవి, జ్యోతి, డాక్టర్ మధు తదితరులు పాల్గొన్నారు.




## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

### ఆర్టీసీ డిఎం - ఎమ్.శివ ప్రసాద్

మహబూబాబాద్ టౌన్, మార్చి06, మేజర్ న్యూస్ (సూర్య): అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు జరగవలసి ఉండగా కురవిజాతర స్పెషల్ ఆపరేషన్స్ ఉన్నందున బుధవారం మహబూబాబాద్ డిపో నందు అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమాలు డిపో మేనేజర్ ఎం శివ ప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా గుమ్మడూరు ఎస్బిఐ బ్రాంచ్ మేనేజర్ నాగమణి పాల్గొన్నారు. ఆర్టీసీ బస్సులలో గత 15 సంవత్సరాలుగా రోజు ప్రయాణం చేస్తున్న వాడపల్లి రమణమ్మ, వాడపల్లి మమతా, ఎస్ రాధిక యుడిసి వెల్ఫేర్ బోర్డు మెంబర్ వి.కిష్టయ్య సతీమణి స్వప్న మరియు అత్యధిక ఆదాయం సంపాదించిన మహిళా ఉద్యోగస్తులను ప్రశంసా పత్రంతో సన్మానించారు. అనంతరం డిపో మేనేజర్ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని మహాలక్ష్మి స్కీం ద్వారా మహిళా మణులు ఆర్టీసీ బస్సులకు చేరువయ్యారన్నారు. మహిళల కొరకు వివిధ రకాల ఆటల పోటీలు, పాటలు, డాన్స్ మొదలగు రిక్రియేషన్ కార్యక్రమాలు నిర్వహించి బహుమతులను అందజేశారు మహిళా దినోత్సవం పురస్కరించుకొని మహిళలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిపో మహిళ ఉద్యోగస్తులు డిపో సూపరెండెంట్ లు శ్యామ్, వెంకన్న, లక్ష్మయ్య, ఏఎమ్ఎఫ్ పాపి రెడ్డి, జగన్, ఏడీసీలు ఆఫీస్ సిబ్బంది సెక్యూరిటీ సిబ్బంది అందరూ కూడా పాల్గొన్నారు.

### లచ్చుమ్మ దహన సంస్కారాలకు

## చేయూత అందించిన లక్ష్మారెడ్డి



నెల్లికుదురు మార్చి 6మేజర్ న్యూస్(సూర్య) మండలంలోని రామన్న గూడెం గ్రామానికి చెందినలచ్చుమ్మ అనారోగ్యంతో బుధవారం ఉదయం మృతిచెందినవిషయంతెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి కాసం లక్ష్మారెడ్డి ,మాజీ ఎంపిటిసి పాశంవీరన్న,కాంగ్రెస్ సీనియర్ లీడర్ కొరివిశెట్టి వెంకన్న,సుంకర శ్రీను,చీకటి జగదీష్ లుమానవతా దృక్పథంతో దహన సంస్కారాలకుఆర్థిక సహాయాన్ని అందజేశారు.లచ్చుమ్మకుఇద్దరు కుమారులు కాగాఒకరు మృతి చెందారనిమరొకరు బ్రతుకు జరువు కోసంవలస వెళ్లి హైదరాబాదులో నివసిస్తున్నారు,వారిని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి దయనీయ స్థితిని చూసి చెల్లించిన నాయకులు దశదినకర్మకుబియ్యం కాంగ్రెస్ పార్టీ తరపున అందిస్తామని తెలిపారు.

# రైతులకు అత్యుత్తమ సాంకేతిక పరిజ్ఞానంతో సేవలు అందించాలి



మహబూబాబాద్ టౌన్, మార్చి06, మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ జిల్లాలో ఎటిగడ్డ తండా, రైతు వేదిక నందు ఎమ్మెల్యే భూక్య మురళి నాయక్, జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, సంబంధిత అధికారులు, రైతులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు, రాష్ట్రంలోని (110) రైతు వేదికలలో రైతు నేస్తం అనే కార్యక్రమన్ని బుధవారంహైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వర్చువల్ విధానంలో ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా రైతులకు అత్యుత్తమ సాంకేతిక పరిజ్ఞానంతో సేవలు అందించడం కోసం రైతు నేస్తం కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని, ఈ పథకం ద్వారా రాష్ట్రంలోని రైతులకు సీజనల్ వారిగా ఎప్పుడు ఏ పంటలు వేయాలిని ఏ ఎరువులు వేయాలిని భూమి యొక్క సాంద్రత పంటలకు సంబంధించిన పూర్తి వివరాలు తెలుసుకోవచ్చున్నారు, (26)రకాల పంటల కు వానాకాలం, రబీ సీజన్లో ఏ పంటలు వేయాలి అనే అంశం తెలుసుకోవచ్చని తెలిపారు, పంటలపై బీమా సౌకర్యం కల్పించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకున్నామని ఆయన అన్నారు, మహబూబాబాద్ జిల్లా లో రైతు నేస్తం కార్యక్రమంపై విస్తృతంగా రైతులకు అవగాహన కల్పించి సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకునేందుకు కృషి చేయాలని సంబంధిత అధికారులకు ఎమ్మెల్యే డా. భూక్య మురళి నాయక్, జిల్లా కలెక్టర్ అద్వైత్





కుమార్ సింగ్ సూచించారు, సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు అందుబాటులో ఉంటూ సేవలు అందించాలని వారు తెలిపారు, ఈ వీడియో కాన్ఫరెన్స్ లో టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్నం శ్రీకాంత్ రెడ్డి, తహసిల్దార్ భగువన్ రెడ్డి, డిఏఓ అభిమన్యుడు, ఏడిఏ లక్ష్మి నారాయణ, ఎంఏఓతిరుపతి, ఏఈఓ పూజిత, వెటర్నరీ డాక్టర్ రాజేష్ రెడ్డి, కేవికే మల్యాల్ శాస్త్రవేత్త కిషోర్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి ఎంపీ మాజీ ఎమ్మెల్యే



నెల్లికుదురు మార్చి 6 న్యూస్(సూర్య): మండలంలోని ఆలేరు గ్రామంలో జడ్పిటిసి మేకపోతుల శ్రీనివాస్ రెడ్డి మంజులదంపతుల కుమారుడి తరుణ్ రెడ్డివివాహంహర్షిత తో ఆదివారం జరగగా నూతన జంటకు ఆశీర్వాదంఅందించడానికి ఏర్పాటు చేసిన వివాహవిందులో బుధవారం మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు,ఎంపీ మాలోతు కవిత,మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ నూతన వధూవరులను ఆశీర్వదించి,విందులో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలోఎంపీపీ ఎర్రబెల్లి మాధవి,మహబూబాబాద్ మున్సిపల్ చైర్మన్ రామ్మోహన్ రెడ్డి,తొర్రూర్ జెడ్పిటిసిమంగళపల్లి శ్రీనివాస్,వైస్ ఎంపీపీ జెల్లా వెంకటేష్,పిఎసిఎస్ చైర్మన్ కాసం లక్ష్మీ చంద్రశేఖర్ రెడ్డి,నాయకులుబండారి శ్రీనివాస్, సుమన్, మండల నాయకులు తదితరులు ఉన్నారు.

## వినూత్నమైన నిరసన తెలిపిన రాయపురపు సాంబయ్య

మహబూబాబాద్ టౌన్, మార్చి06, మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ లో బుధవారం కాంగ్రెసు పార్టీ సీనియర్ నాయకులు రాయపురపు సాంబయ్య వినూత్నమైన నిరసన తెలిపారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ లో ఏఐసీసీ అధినేత్రి సోనియా గాంధీ చిత్ర పటానికి మెకాళ్ళ పై కింద కూర్చొని తల్లి సోనియా గాంధీ కి దండం పెడుతూ మా కులస్థులకు టిక్కెటు ఇవ్వాలంటూ వేడుకున్నారు. జై సోనియా గాంధీ అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎస్కె అమీర్ పాషా, షరీఫ్, వేలుగు శ్రీకాంత్ రాయపురం సంపత్, కట్టా పాపయ్య, రాగ మల్లయ్య ఉంగ్రాతి కరుణాకర్, రాజేష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ సత్తా చాటాలి



### ప్రతి కార్యకర్త కుటుంబాన్ని కంటికి రెప్పలా కాపాడుకుంటా

### మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

రాయపర్తి మార్చి 6 (మేజర్ న్యూస్ సూర్య): వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో బి ఆర్ ఎస్ పార్టీ సత్తా నిరూపించేందుకు ప్రతి కార్యకర్త సిద్ధంగా ఉండాలని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు బుధవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయం ఆవరణలో బి ఆర్ ఎస్ మండల స్థాయి సమావేశాన్ని నిర్వహించారు ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు హాజరై మాట్లాడుతూ బి ఆర్ ఎస్ కార్యకర్తలు అధైర్య పడవద్దని మళ్లీ మన రోజులు వస్తాయన్నారు ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం తాము ఇచ్చిన హామీలను నెరవేర్చలేక ప్రజలు నిరాశ చెందుతున్నారన్నారు గత బిఆర్ఎస్ ప్రభుత్వం అందించిన పథకాలు కూడా నేటి వరకు ప్రజలకు అందలేకపోయాయన్నారు మన ప్రభుత్వం హాయంలో చేసిన పనులు చెప్పుకోదగ్గమని అన్ని రంగాల్లో ప్రతి గ్రామాన్ని అభివృద్ధి పరచామన్నారు కానీ ఇప్పుడున్న రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీల నెరవేర్చలేక గ్రామాలను అభివృద్ధి పరచలేక ప్రజల్లో వారిపై నమ్మకం పోతుందన్నారు ప్రతి కార్యకర్త కుటుంబాన్ని కంటికి రెప్పలా కాపాడుకుంటానని మీ కష్టసుఖాలలో పాలు పంచుకుంటానని మీరు అధైర్య పడవద్దు అని ధైర్యం చెప్పారు ప్రతిపక్షం మనకు కొత్త కాదని ప్రతి ఒక్కరూ పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలన్నారు ఈ సమావేశంలో జిల్లా నాయకులు గుడిపూడి గోపాల్ రావు ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి జడ్పిటిసి రంగు కుమార్ జిల్లా నాయకుడు బిల్లా సుధీర్ రెడ్డి మండల పార్టీ అధ్యక్షుడు మూనావత్ నరసింహ నాయక్ కార్యదర్శి పూస మధు ఆశరఫ్ రాంబాబు గబ్బిడ బాబునాయకులు భువనగిరి ఎల్లయ్య మొర్రి రాజేందర్ బిల్లా సుభాష్ రెడ్డి అయిత రామచందర్ కింటా శ్రీను శ్రీధర్ అన్వర్ వెంకన్న సోమయ్య తదితరులు పాల్గొన్నారు

## ప్రజా పాలన సేవా కేంద్రం ప్రారంభం

చిట్యాల, ఫిబ్రవరి 6 మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ప్రజాపాలన సేవా కేంద్రాన్ని బుధవారం ఎంపీపీ దావు వినోద వీరారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ వినోద మాట్లాడుతు గత ప్రజా పాలన కార్యక్రమంలో ధరకాస్తు చేసుకొని గృహజ్యోతి పతకంలో 200 యూనిట్ల లోపు జీరో బిల్లు రాని వారు, మహాలక్ష్మి పతకం లో గ్యాస్ సబ్సిడీ పడని వారు, ఇంత వరకూ ప్రజా పాలన ధరకాస్తు చేయని వారు ఈ ప్రజా పాలన సేవా కేంద్రంలో ధరకాస్తు చేసు కోవచ్చని అమే తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ రామయ్య, ఎంపీఓ రామకృష్ణ, కార్యాలయ పర్యవెక్షకులు మహబూబ్ హుస్సేన్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



# మహిళా శక్తి అద్వితీయం

## నారి లోకం సహకారమే విజయాలకు సోపానం

### భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు సిరికొండ బలరాం

ములుగు సూర్యా ప్రతినిధి మార్చ్ 6 (మేజర్ న్యూస్): ములుగు జిల్లా కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నారీ శక్తివంతం అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని పద్మశాలి ఫంక్షన్ హాల్లో నిర్వహించిన నారీ శక్తివంతం అభియాన్ కార్యక్రమానికి మండల అధ్యక్షులు గాదం కుమార్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షులు సిరికొండ బలరాం హాజరయ్యారు. మహిళా శక్తివందన్ అభినందన్ లో భారత ప్రధాని నరేంద్ర మోడీ ప్రసంగాన్ని లైవ్ లో ఎల్ఈడి ద్వారా వీక్షించే కార్యక్రమానికి మహిళలు భారీ ఎత్తున హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా అధ్యక్షులు సిరికొండ బలరాం మాట్లాడుతూ మహిళల సాధికారత కొరకు నరేంద్ర మోడీ అనేక సంక్షేమ పథకాలు అందించారన్నారు. గత తొమ్మిది సంవత్సరాల సుపరిపాలనలో మహిళా సంఘాలకు ఎన్నో వడ్డీలేని రుణాలు అందించి మహిళల ఆర్థిక స్వావలంబనకు తోడ్పడ్డారన్నారు. మహిళలు ఒక శక్తిగా ఎదిగే విధంగా పథాకాలను ప్రారంబించారని అన్నారు. మోడీ పాలనలో





మహిళలకు ఉజ్వల గ్యాస్, జన్ దన్ అకౌంట్, మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు, ఎంఎస్ఎమ్ఈ ద్వారా రుణాలు, ముద్రా యోజన ద్వారా వీది వ్యాపారులకు రుణాలు అందించారని తెలిపారు. రాబోవు రోజుల్లో మహిళా సంఘాలకు, రైతులకు ఉపయోగపడే విధంగా జోన్ ల వారిగా శిక్షణ ఇచ్చి ఆర్థికంగా అదుకునే గొప్ప కార్యక్రమం చేపట్టనున్నట్లు తెలిపారు. అయోధ్యలో రామమందిరం నిర్మించి మనకు బాలచంద్రుడి దర్శణ భాగ్యం కల్పించిన మోడీకి రాబోవు పార్లమెంట్ ఎన్నికల్లో కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి నరేంద్రమోడీని ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ములుగు ప్రభారి నరోత్తంరెడ్డి, మహిశామోర్చా అధ్యక్షులు చందా జ్యోతి, గుగులోతు స్వరూప, జిల్లా ప్రధాన కార్యదర్శి నగరపు రమేశ్, జిల్లా ఉపాధ్యక్షుడు భూక్యజవహర్ లాల్, జిల్లా కార్యదర్శి శ్రీమంతుడు రవింద్రాచారి, కిసాన్ మోర్చాఅధ్యక్షులు జినుకల కృష్ణాకర్ రావు , చల్లూరిమహేందర్, రవి రెడ్డి, మండల అధ్యక్షులు మద్దినేనితేజరాజు, జాడి వెంకట్, పైడాకుల మల్లేష్, రాజశేఖర్, హేమాద్రి, అల్లెశోభన్ మరియు వివిధ మహిళా సంఘాల అధ్యక్షులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని ప్రధాన మంత్రి ప్రత్యేక్షప్రసారాన్ని తిలకించినారు.



## ఇంటర్ పరీక్షా కేంద్రాన్ని సందర్శించిన వరంగల్ కలెక్టర్

రాయపర్తి మార్చి 6 (మేజర్ న్యూస్ సూర్య): మండల కేంద్రంలోని గురుకుల ఆశ్రమ కళాశాలలోని జరుగుతున్న ఇంటర్ పరీక్ష కేంద్రాలను వరంగల్ కలెక్టర్ ప్రావిణ్య బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా విద్యార్థులకు మౌలిక వసతులు పరీక్షా రాసే విధానం పట్ల పరీక్ష ఇంచార్జి అధికారులను అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ పరీక్షా కేంద్రాలలో విద్యార్థులకు మౌలిక వసతులు సక్రమంగా ఉంచాలని పరీక్షా నియమ నిబంధనలో ఎలాంటి దుర్వినియోగానికి పాల్పడవద్దని అన్నారు విధి నిర్వహణలో ఎవరైనా సక్రమంగా నడుచుకోకపోతే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు ఆమె వెంట తాసిల్దార్ శ్రీనివాస్ ఆర్ ఐ చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు

## అభివృద్ధి పనులకు శంకుస్థాపన

### ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



శాయంపేట ,మార్చి 0 6, సూర్య న్యూస్: భూపాలపల్లి నియోజకవర్గంలోని అన్ని గ్రామాల అభివృద్దే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. బుధవారం భూపాలపల్లి నియోజకవర్గం శాయంపేట పేట మండలంలోని కొప్పుల, వసంతాపూర్, గంగిరేణిగూడెం, సూర్యానాయక్ తండ, సాధనపల్లి, కాట్రపల్లి, నేరేడుపల్లి, ప్రగతి సింగారం, పత్తిపాక, శాయంపేట, ఆరెపల్లి, మైలారం, జోగంపల్లి, పెద్దకోడెపాక గ్రామాలల్లో ఎంజిఎన్ఆర్ఈజి ఎస్ పథకం ద్వారా మంజూరైన నూతన సిసి రోడ్లు, పైప్ లైన్ నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు.ప్రగతిసింగారం గ్రామంలోని బస్టాండ్ కూడలిలో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. శాయంపేట మండల కేంద్రంలోని ఐ. కే. పీ కార్యాలయంలో సామాజిక అధికారిత శిబిర్ అలీమ్ కో వారి సౌజన్యంతో వికలాంగ వయోవృద్దులకు ఉచిత పరికరాలను ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. అందుకు కట్టుబడి ఉన్నామని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ ఫలాలు ప్రతి ఒక్కరికి అందేలా కృషి చేస్తానని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.



## అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాలు

గూడూరు మార్చి 6 మేజర్ న్యూస్ (సూర్య ) అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా గూడూరు మండలం పోనుగుడు గ్రామంలో అంగన్వాడి కేంద్రాలు భద్రుతండ, పొనుగోడు, టేకుల తండాల ఆధ్వర్యంలో సిడిపిఓ అధికారి నీలోఫర్ ఆజ్మీ, సూపర్వైజర్ విజయ కుమారి ఆదేశాల మేరకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాలను పొనుగోడు పాఠశాల విద్యార్థులతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఓ నీలోఫర్ అజ్మీ, పొనుగోడు హై స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు రజిత,లు మాట్లాడుతూ మహిళా హక్కుల చట్టాల గురించి అవగాహన కలిగించే విధంగా వివరించారు. 19వ శతాబ్దం తొలినాలలో రాడికల్ భావజాలం పెరిగిపోయిన గందరగోల పరిస్థితిలో ఈ మహిళ దినోత్సవం మొదలైంది మహిళలపై వేధింపులు అసమానత అంశాల పట్ల 1980 సంస్కరణ కోసం ఉద్యమంలో పాల్గొని గొంతు వినిపించారు మహిళలు. అదే సమయంలో 15,000 మంది మహిళలు వేతనం పని గంటలు ఓటు హక్కు అంశాలపై న్యూయార్క్ నుంచి కవాతు చేశారు 1910 లో డెన్మార్క్ లోని కోపెన్ హాగన్ శ్రామిక మహిళల రెండు అంతర్జాతీయ సదస్సులు నిర్వహించింది జన్మాన్ మార్క్ లిస్ట్ సిద్ధాంతకర్త అయిన క్లారా జెట్కిన్ అంతర్జాతీయ మహిళా దినోత్సవం ప్రతిపాదించింది అని అన్నారు. ఈ అంతర్జాతీయ మహిళా దినోత్సవం ను ఏటా ప్రతి దేశంలో జరుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ మంజుల, చంద్రమణి, నాగమణి ప్రమీల, గ్రామ మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## చిట్యాల సిఐగా మల్లేష్ బాధ్యతల స్వీకరణ



చిట్యాల, మార్చ్ 6 మేజర్ న్యూస్: చిట్యాల నూతన సర్కిల్ ఇన్స్ పెక్టర్ గా దగ్గు మల్లేష్ బుధవారం కార్యాలయంలో బాధ్యతలను స్వీకరించారు. చిట్యాల సిఐగా పని చేసిన వేణు చందర్ ను వరంగల్ కమి షనరేట్ కు అటాచ్ చేస్తూ అతని స్థానంలో వరంగల్ కమిషనరేట్ పరిధిలోని మామునూర్ పోలీస్ శిక్షణ కేంద్రంలో పని చేస్తున్న దగ్గు మల్లేష్ ను చిట్యాల సర్కిల్ ఇన్స్ పెక్టర్ గా నియమిస్తూ రేంజ్ ఐజి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా సర్కిల్ పరిధి చిట్యాల, ఘనపూర్, టేకుమట్ల, మొగుళ్ళపల్లి, రేగొండ ఎస్సైలు జంగిలి రమేష్, సాంబమూర్తి, సుధాకర్, మాధవ్, రవికుమార్ లు బాధ్యత స్వీకరించిన సీఐ దగ్గు మల్లేషను మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

# ఎంపీ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలి




## పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి

గీసుకొండ ( సంగెం), మార్చి 06, సూర్య న్యూస్: వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించేందుకు ప్రతి కార్యకర్త సమిష్టిగా పనిచేయాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి కార్యకర్తలకు పిలుపునిచ్చారు.బుధవారం సంగెం మండలం తిగరాజు పల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ సమావేశం తిగరజుపల్లీ గ్రామంలోని ఎన్ టి ఆర్, శివాజీ జంక్షన్ బొద గల ఆదర్శ హై స్కూల్లో నిర్వహించారు. సమావేశానికి పరకాల ఎమ్మెల్యే శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి కాంగ్రెస్ పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు, ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్ట్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అంజన్ రావు ఎమ్మెల్యే శ్రీ రేవూరి ప్రకాష్ రెడ్డి పై రాసిన భగభగ మండే సూర్యుడు పాట ఆడియో ఎమ్మెల్యే ఆవిష్కరించారు. అనంతరం వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం పార్టీ శ్రేణులు చేపట్టాల్సిన కార్యక్రమాలపై చర్చించారు.పరకాల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆదివారం పరకాల పట్టణ, పరకాల, నడికుడా, ఆత్మకూర్, దామెర మండలాల కాంగ్రెస్ పార్టీ కోర్ కమిటీ సభ్యులతో ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి సమావేశం నిర్వహించారు. గత అసెంబ్లీ ఎన్నికల ఫలితాలను విశ్లేషిస్తూ వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో చేపట్టాల్సిన కార్యక్రమాలపై చర్చించారు. గత అసెంబ్లీ ఎన్నికలలో వచ్చిన మెజార్టీ కంటే వచ్చే పార్లమెంట్ ఎన్నికలలో పరకాల నియోజకవర్గం నుండి అత్యధిక మెజార్టీ తీసుకొని రావడానికి ప్రతి కార్యకర్త గ్రామ వార్డు బూతు స్థాయిలో కష్టపడి పని చేయాలని కోరారు. అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన అభయాస్తం ఆరు గ్యారెంటీల హామీల అమలులో రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని చెప్పారు. ఇప్పటికే 6 గ్యారంటీలలో నాలుగు అమలు చేశామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీకి రాష్ట్రంలో ప్రజాధరణ మరింత పెరిగిపోయిందని అన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీని ప్రజలు బొంద పెట్టడం ఖాయమని , బిజెపి ఉనికి కోసం తాపత్రయ పడుతుందని అన్నారు. బిఆర్ఎస్, బిజెపి పార్టీలు కాంగ్రెస్ కి పోటీనే కాదని



గత అసెంబ్లీ ఎన్నికలలో వచ్చిన ఫలితాల కంటే ఎక్కువగా పరకాల నియోజకవర్గం నుండి కనీసం 20 వేలకు పైగా మెజార్టీ ఇచ్చేందుకు నాయకులు సమిష్టిగా కలిసి పని చేయాలని అన్నారు. ఇప్పటినుండి ఎన్నికల వరకు గ్రామ వార్డు బూత్ స్థాయిలో పూర్తి సమయం కేటాయించి ప్రజలలో మమేకమై కాంగ్రెస్ పార్టీ బలోపేతం చేసేందుకు నిరంతరం కృషి చేయాలని ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి కోరారు. ₹కష్టపడి పనిచేసే కార్యకర్తలకు అండగా ఉంటానని ఏ కష్టం వచ్చినా కడుపులో పెట్టి కాపాడుకుంటానని పార్టీకి విధేయులుగా ఉన్న నాయకుల కార్యకర్తలకు తగిన గుర్తింపు గౌరవం ఉంటుందని అని ఎమ్మెల్యే అన్నారు. బిఆర్ యస్, బిజెపి పార్టీల నుండి నాయకులు కాంగ్రెస్ పార్టీలోకి చేరేందుకు ముందుకు వస్తున్నారని నిజాయితీగల నాయకులను కాంగ్రెస్ పార్టీలో చేర్చుకొవాలని నాయకులు ఎటువంటి బేశ జాలకు పోకుండా కాంగ్రెస్ పార్టీ బలోపేతమే లక్ష్యంగా పనిచేయాలని ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి నాయకులను కోరారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# రైతునేస్తం వీడియో కాన్ఫరెన్సింగ్ సమావేశంలో

## జిల్లా కలెక్టర్ ప్రావీణ్యతో పాల్గొన్న వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

వర్ధన్నపేట మార్చి 06(మేజర్ న్యూస్ సూర్య): వర్ధన్నపేట మండల పరిధిలోని రైతువేదిక లో వీడియో కాన్ఫరెన్సింగ్ సమావేశంలో వరంగల్ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య తో కలిసి పాల్గొన్న వర్ధన్నపేట శాసనసభ్యులు విశ్రాంత ఐపిఎస్ అధికారి కేఆర్ నాగరాజు అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మన కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల ప్రగతిపై ప్రత్యేక దృష్టి సారిస్తోంది. ఈ నేపథ్యంలోనే రైతు నేస్తం పేరిట ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరో వినూత్న కార్యక్రమాన్ని అందుబాటులోకి తీసుకురానున్నారని ఇందులో భాగంగా రాష్ట్రంలోని రైతు వేదికల్లో దృశ్యశ్రవణ (వీడియో కాన్ఫరెన్సింగ్) సేవలను 'రైతునేస్తం' పేరిట ₹సీఎం రేవంత్రెడ్డి వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సచివాలయం నుంచి ప్రారంభించారు.అనంతరం రాష్ట్రవ్యాప్తంగా 2601 రైతు వేదికలు ఉన్నాయి. వీటిలో 'రియల్ టైమ్ సొల్యూషన్ త్రూ డిజిటల్ ప్లాట్ఫాం' ప్రాజెక్టు కింద ప్రయోగాత్మకంగా మొదటి విడత 110 కేంద్రాల్లో ఈ వ్యవస్థను ఏర్పాటు చేశారు.తెలంగాణ స్టేట్ టెక్నాలజీ సర్వీసెస్ లిమిటెడ్ దీనికి పరికరాలు సమకూర్చింది. టీఫైబర్, బీఎస్ఎన్ఎల్లు కనెక్టివిటీ కేబుల్ నెట్వర్క్ను సమకూర్చాయి. వచ్చే ఉగాది నాటికి మిగిలిన అన్ని రైతువేదికల్లో ఈ వ్యవస్థను అనుసంధానం చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.శాస్త్రవేత్తలు, అధికారులు, రైతుల మధ్య ప్రత్యక్ష, పరస్పర విషయ మార్పిడికి జూమ్, యూట్యూబ్ లైవ్ ద్వారా రైతువేదికలకు లింక్ చేస్తారని సీఎం రేవంత్ తెలిపారు. శాస్త్రవేత్తలు, విస్తరణ అధికారులతో క్షేత్రస్థాయి సమస్యలపై ముఖాముఖిగా చర్చిస్తారన్న ఆయన.. డిజిటల్ సేవలలో భాగంగా శాస్త్రవేత్తలు, నిపుణులు ఎల్లపుడూ అందుబాటులో ఉంటారని చెప్పారు. రైతు వేదికల్లో ప్రతి మంగళవారం, శుక్రవారం రైతులకు నేరుగా ఆన్లైన్లో శిక్షణ ఇస్తారని వివరించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా కిసాన్ కాంగ్రెస్ సెల్ అధ్యక్షుడు బొంపల్లి దేవేందర్ రావు, మండల, గ్రామ పార్టీ నాయకులు స్థానిక మున్సిపల్ ఛైర్మన్, కౌన్సిలర్, తో పాటు రైతు సంఘాల నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# వైన్స్ షాప్‌ల దందా

**పట్టించుకొని ఎక్సైజ్ అధికారులు**

**ఫుల్ బాటిలకు అదనంగా 60, బీరు 10.**

**అసలు పర్మిటి సౌకర్యం ఉందా లేదా?**

**ప్రభుత్వం చెప్పేంది ఏంటి బ్రాందీ షాప్‌లలో జరిగేది ఏంటి? చూసి చూడనట్టు వదిలేస్తున్న ఎక్సైజ్ అధికారులు**

ఖానాపూర్ మర్చి 06,సూర్య న్యూస్ : ఖానాపూర్ మండలంలోని ఖానాపూర్ రెండు వైన్స్ షాప్ లు,అశోక్ నగర్ లో ఒకటి, పాఖల వైన్స్ బ్రాందీ షాప్ పేరు అశోక్ నగర్ ది కాని షాపు అయోద్య నగర్ లో ఉంది. అది ఏక్కడ స్థలం అని అధికారులు క్షుణ్ణంగా పరిశీలించాలి. అలాగే వైన్ షాప్ లకు కనీస సౌకర్యాలు లేకున్నా ఎక్సైజ్ అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదు. వైన్ షాపులలో ఫుల్ బాటిల్ కు అదనంగా 60 రూపాయలు ఒక బీరు కు అదనంగా 10 రూపాయలు,గ్లాసులకు 10 రూపాయలు మంచినీరుకు 10 రూపాయలు అదనంగా తీసుకొని మందుబాబుల జేబులు చిల్లు కొడుతున్నారు. ఇవే కాకుండా మందు బాటిలకు స్టిక్కర్లు వేసి బెల్ట్ షాపుల వారి దగ్గర అదనపు చార్జీలు వేస్తున్నారు. ఒక వైన్ షాపుకు ప్రభుత్వ నియమ నిబంధన ప్రకారం



ఉండవలసిన కనీస సౌకర్యాలు లేకున్నా వైన్ షాపులు నడిపిస్తుంటే ఎక్సైజ్ అధికారులు ఎంచేస్తున్నారు. ఎక్సైజ్ సిఐ పట్టించుకుంటారా లేదా జిల్లా అధికారులు పట్టించు కుంటారా వేచి చూడాలి.



# విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



చిట్యాల మార్చి 6 మేజర్ న్యూస్: మండలంలోని చల్లగరిగ ప్రాథమిక పాఠశాలలో బుధవారం విద్యార్థులే ఉపాధ్యాయులుగా వ్యవహరించి స్వయం పరిపాలన దినోత్సవం జరుపుకున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోవింద సత్యనారాయణ తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా విద్యార్థిని చందన, రసజ్ఞ, ప్రత్యూష, హన్సిక, సిద్ధాంత కుమార్, తన్విత్, సంధ్య, త్రిలోక్, శ్రీ హర్షిత్ లు ఉపాధ్యాయులుగా వ్యవహరించి విద్యార్థులకు విద్యాబోధన చేశారు. ఈ సందర్భంగా ప్రతిభ కనబరిచిన ఉపాధ్యాయ విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయు లు పచ్చిక భగవాన్ రెడ్డి, శ్రీలత, నీలమ్మ తదితరులు పాల్గొన్నారు.